PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — మంగళవారం — 25—8—1981 — సంపుటం : 68 — సంచిక: 144 — పుటలు : 6 — వెల: 45 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చందా వివరాలు
(తేది 8—5—1981 సంచిక చూడండి)

	ఏజంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
మూడు నెలలకు	16-25	16-90
ఆరు నెలలకు	32-50	33-80
సంవత్సరానికి	65-00	67-60

సంస్థాన
ముద్రణాలయం
నడుపాలయ

72 మున్సిపల్ ఛేర్మన్ పదవులు ఇం.కాం.కైవసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24:

రాష్ట్రంలో వివిధ పురపాలక సంఘాలకు పూర్వవారం జరిగిన అధ్యక్షుల ఎన్నికలో 31 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్రంలోని 81 పురపాలక సంఘాలలో హైకోర్టు ఉత్తర్వులవల్ల మూడు పురపాలక సంఘాలకు ఎన్నిక నిలిపి వేయబడింది. ఆ సంఘాలు అనకాపల్లి, పిఠాపురం, నరసరావుపేట.

మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణ్‌పేట్, ఆదిలాబాదు జిల్లాలోని బైన్సాపుర పాలక సంఘాలలో కోరంలేక అధ్యక్షుని ఎన్నిక వాయిదా పడింది.

నేడు ఎన్నికైన 76 మంది పురపాలక సంఘాధ్యక్షులలో 72మంది ఇం.కాం.కు చెందినవారని పి.సి.సి. ఐ వర్గీయవారు చెప్పారు.

ప్రొద్దుటూరు, భీమునిపట్నం, జమ్మలమడుగు, నల్గొండ పురపాలక సంఘాలకు ఇందిరా కాంగ్రెసేతరులు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నుకొన్న పురపాలక సంఘాలకు ఒక్కొక్క దానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 25 వేలు బహుమానాన్ని ప్రకటించింది. ఈ మొత్తం ఆయా పురపాలక సంఘాలలో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తారు.

ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నుకొన్న పురపాలక సంఘాలు—విజయనగరం, పలాస, పార్వతీపురం, పెద్దాపురం, నందిపేట, నర్సాపురం, ఉండ్రాజవరం, గూడూరు, గుడివాడ, రేపల్లె, తెనాలి, పొన్నూరు, కావలి, శ్రీకాళహస్తి, హిందూపూర్, రాయచోటి, కర్నూలు, నంద్యాల, ఎమ్మిగనూరు, తాండూరు, మెదక్, సదాశివపేట, జహీరాబాదు, మంచిర్యాల, కాగజనగర్, గద్వాల, కరీంనగర్, భీమునిపట్నం, బాసర, మార్కాపురం, కడప.

కాగజనగర్, తుని, కొవ్వూరు, నల్గొండ, నిడదవోలు, సంగారెడ్డి, పామర్రుకోట, మంచిర్యాల, భువనగిరి, గూడూరు పురపాలక సంఘాలకు హరిజన అభ్యర్థుల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. హరిజనులే చైర్మెన్లుగా ఎన్నికయిన పిఠాపురం పురపాలక సంఘంలో హైకోర్టు ఉత్తర్వువల్ల ఎన్నిక నిలిపివేయబడింది.

31 మంది ఛేర్మన్‌ల ఏకగ్రీవ ఎన్నిక

విజయనగరం పురపాలక సంఘానికి అధ్యక్షురాలుగా మహిళ అభ్యర్థి శ్రీమతి పూసపాటి సునీలా గజపతిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వివిధ పురపాలక సంఘాలకు ఈక్రింది వారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు: ప్రొద్దుటూరు — శ్రీ ఎల్లారెడ్డి, పుష్పారెడ్డి, అనంతపూర్— శ్రీ ఎ. నారాయణ రెడ్డి, గుంతకల్— శ్రీ ఎ. జగదీష్, హిందూపూర్— శ్రీ దశరథరామయ్య, తాడిపత్రి— శ్రీ సుంకు ప్రసాద్, కదిరి— శ్రీ సి. ఎ. రసూల్, ఎమ్మిగనూరు — శ్రీ మహాదేవ సోమప్ప శివన్న, సంగారెడ్డి — శ్రీ అస్కర్ అలీ, మెదక్ — శ్రీ చింతల రాజయ్య, సిద్దిపేట— శ్రీ పి. రాజమౌళి, భువనగిరి — శ్రీ విట్టం యాదగిరి, నిజామాబాదు— శ్రీ గంగా కిషన్, గద్వాల— శ్రీ డి. కె. భారత సింహారెడ్డి, కరీంనగర్— శ్రీ నరహరిలక్ష్మణ్, జగిత్యాల — శ్రీ పి. ఆశాలత, తిరుపతి — శ్రీ పి. ఎస్. గురువారెడ్డి, మదనపల్లి — శ్రీ ఆర్. రెడ్డప్పనాయుడు, కోవూరు—శ్రీ అండూరపు వరహా నరసింహం, పార్వతీపురం— శ్రీ తిరుమల రామమూర్తి, కాకినాడ— శ్రీ జ్యోతుల నీలాదేవి, రాజమండ్రి— శ్రీ ఎ. సి. వై. రెడ్డి, అమలాపురం—శ్రీ కలువకొలను—సూర్యనారాయణ, పామర్రుకోట— శ్రీ పి. వెంకటరాజు, రామచంద్రాపురం — శ్రీ కె. రామచంద్రరాజు, తుని — శ్రీ బత్రి సూర్యనారాయణ, ఏలూరు— శ్రీ బి. శ్రీహరిరావు, భీమవరం— శ్రీ కె. గోవిందరావు, నరసాపురం— శ్రీ మండా సత్యనారాయణమూర్తి, నిడదవోలు— శ్రీ చిన్నాల వెంకన్న, మచిలీపట్నం—శ్రీ పేరి కృష్ణమూర్తి, గుంటూరు— శ్రీ గోలను కొండలరావు, బాపట్ల— శ్రీ తాడి వెంకటనరసింహారావు, రేపల్లె— శ్రీ వెన్నా కాని సీతారామయ్య, పొన్నూరు— శ్రీ పాలపర్తి నాయుడమ్మ, మంగళగిరి— శ్రీ ఎస్. వెంకటకోటయ్య, ఒంగోలు — శ్రీ బత్తులబాలయ్య, చీరాల— శ్రీ తులాబంధు వెంకటప్పయ్య, గూడూరు— శ్రీ బి. మస్తానయ్య, చిత్తూరు —శ్రీ ఆర్. జ్యోతినాయుడు.

ధర్మవరం— శ్రీ గడ్డం పార్థసారథి, కార్కాపురం — శ్రీ పి. చెంచయ్య, నెల్లూరు — శ్రీ వి. మాలకొండయ్య, పోర్వూరు — శ్రీ డి. రామమూర్తి.

(5 వ పేజీలో వివరాలు.)

కొత్త దాస్ అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 24:

కొత్తదాసు, ఆయన సహచరులు చాదర్‌ఘాట్ పోలీసు స్టేషన్‌లో అల్లరి చేసినందుకు వారిని నేడు జాతీయభద్రతా చట్టం క్రింద మళ్ళీ అరెస్టు చేశారు. స్టేషన్ దగ్గరకు కొత్తదాసు ఇల్లు.

★ మంచు కరిగి ప్రపంచం మునిగే ప్రమాదం

వాషింగ్టన్, ఆగస్టు 24:

ప్రపంచం వేడెక్కుతోంది. ఈ వేడివల్ల దక్షిణ ధ్రువంలోని మంచు కరిగి వచ్చే శతాబ్దిలో అమెరికాలో సూర్యరశ్మిని ప్రసరించే ప్రాంతాలు కొన్ని మునిగిపోయే ప్రమాదం ఉందని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

1960 నుంచి ప్రపంచంలో ఉష్ణోగ్రత 0.2 డిగ్రీలు పెరిగిందని వారు ఒక వ్యాసంలో తెలియచేశారు. మనం కాల్చే ఇంధనంవల్ల భూమి వాతావరణంలో ప్రవేశిస్తున్న అదనపు కర్బన ద్వాయాక్సైడు బహిష్కరణ (కార్బన్ డయాక్సైడు) ఇందుకు కారణమని వారు అన్నారు. ఈ భూమి వాతావరణంలో ఉష్ణోగ్రత ఇలా పెరుగుతూపోతే మౌంట్ మీద దక్షిణధ్రువంలో నిమంచు కరిగి సముద్రాలలో నీటి మట్టం 5 శతకం 6 మీటర్లు) 16 శతకం 20 అడుగులు పెరగవచ్చునని, అలా నీటిమట్టం పెరిగి లూసియానా, ఫ్లోరిడా రాష్ట్రాలలో 25 శాతం, న్యూజెర్సీ, సమీపంలో ఇతర పల్లపు ప్రాంతాలలో 10 శాతం మునిగి పోవచ్చునన్న భయాన్ని శాస్త్రజ్ఞులు వెల్లడించింది.

ఇప్పుడున్న కర్బన్ వాతావరణంలో ఉన్న కార్బన్ డయాక్సైడు రెట్టింపు అయితే అమెరికా పడమటి భాగాలూ, కెనడాలోని, మధ్య ఆసియా పీఠభూమి (ప్రాంతాలు దుర్భిక్షాన్ని గురి అవుతాయి.

ఇలా జరుగుతుందని జోస్యం చెప్పాలంటే శాస్త్రజ్ఞులు విధానాలు జరపాల్సి ఉంటుందని వారన్నారు. వాతావరణంలో కార్బన్ డయాక్సైడు పరిమాణం తగ్గించడం, పెంచడం ద్వారా తమ శక్తులు ఈ పరిణామాలను అరికట్టగలవని వారు వెల్లడించారు.

★ పేరా

ప్రయాణీకుడు?

హైదరాబాద్, ఆగస్టు 24

బెంగుళూరుకు బయలు దేరాల్సిన సూపర్ డీలక్స్ బస్‌లో ప్రయాణికుల సంఖ్య చూసి ఎన్నిసార్లు లెక్కపెట్టినా ముప్ఫై ఒక్కటే వస్తుంది. సమస్యేమి రెండు వచ్చే కాని బస్సు బయలు దేరడానికి వీలులేదు.

"వద్దనా దిగారా? అని అడుగుతూనే వున్నారు. జవాబు మాత్రం ఇద్దరూ యివ్వరు. మొదట్లో టికెట్టు తనికీ చేయడం ప్రారంభించినప్పటి నుంచి నిజాన్ని ఇద్దరూ దిగలేదు.

ఇన్స్పెక్టర్ టికెట్లను చెక్ చేసి 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు కిటికీ రిజర్వేషన్ షీట్‌ను ప్రెసిడెంటుకు అందించాడు. డ్రైవర్ ప్రయాణికులను లెక్కపెట్టగా ఒకటి తక్కువున్నారు. దాంతో డ్రైవర్, ఇన్స్పెక్టర్ ప్రయాణికులను మళ్ళీ మళ్ళీ లెక్కపెట్టడం, షీట్‌లోని నంబరు నెంబరును కూడా సరిచూసుకోవడంతో అరగంట గడచిపోయింది. అయినా తక్కువైన ప్రయాణీకుడి జాడ తెలియలేదు.

ఇక లాభం లేదనుకుని టికెట్టు చెకింగ్ మళ్ళీ ప్రారంభించారు.

ఒక దంపతులు మహాడు టికెట్టు చూపెట్టారు. 'మీరు మహాడు వెళ్ళరని అడిగా మేము అంటూ దంపతులిద్దరూ. మీ రిద్దరే కదండీ మూడో వ్యక్తి ఎవరు గాడు? ఇన్స్పెక్టరు. అప్పుడు ఇలాగేనండి అంటూ ఒళ్ళో వున్న ఒక పసికందును చూపెట్టారా దంపతులు.

ఈ పసిపాపకు 74 రూపాయలు పెట్టి టికెట్టు కొన్నారా? అంటే మ్రాంతంతాలోన్లో పడికోబెట్టుకోవటం కష్టమని కొన్నామన్నారు.

నిలాగే తేనేమి అరగంట ఆలస్యంగానైనా డీలక్స్‌బయలుదేరింది.

[హి.వ.]

★ అమానుషం

ఉదకమండలం ఆగస్టు 24

ఇక్కడికి సమీపంలోని ఒక గ్రామంలో 25 ఏళ్ళ యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. వింత కూతురు 11 నెల పిల్లని లైంగిక అత్యాచారం చేశాడట.

ఈ పసిపిల్లను తాత అవ్వ ఆస్పత్రికి తీసుకనివచ్చారు. మానభంగం జరిగినట్లు వైద్యులు ధృవపరిచారు.

అరెస్టయిన యువకుడి రక్త పరీక్షలో రసాయనిక పరీక్షకు పంపారు. అత్యాచారాలు రివాజులో వుంచ వలసిందిగా న్యాయస్థానం ఉత్తర్వు చేసింది.

అందని కౌగిలి

(బ్రెండా డేనియల్స్‌పై చిన్నప్పుడు చేసిన లైంగిక అత్యాచారం కార్యక్రమం మరోటి లేదు. చిన్నప్పుడు స్కూల్లో, చదివేరోజుల్లో తోటిపిల్లలు దొంగాటలో ఆమె వెనకాల దాక్కునేవారు. అప్పటికే అంతలా వుండేది. అప్పటికంటే యౌవనశక్తి దినదిన ప్రవర్ధమానం అవుతూ 30వ ఏటికి పాటలో వున్నంత అందమయింది. అప్పటికి ఆమె బరువు 389 పౌండ్లు. కాలువిరిగి కాలువేసుకుని కూర్చోలేకపోయేది. డాక్టర్లు ఇక అంటే చచ్చిపోతావని హెచ్చరించారు. దానితో పాటుగా తిండి తగ్గించేసింది. చెత్తాచెదారం తినడంమానేసి, కూరలు, పుడికించిన కోడిసుద్దలాంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని మితంగా తీసుకోవడం మొదలుపెట్టింది.

(పూర్తి వివరాలతో భర్త సంబరం)

ప్రత్యేక పోలీసుల పికెటింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24:

ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేసినందుకు నిరసన తెలుపుతూ పర్యాలు రెండవ బెటాలియన్‌కు చెందిన ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసుల పూర్వవారంనాడు నగర పోలీసు కమిషనర్ కార్యాలయం ముందు పికెటింగ్ జరిపారు.

సస్పెండ్ చేయబడిన ముగ్గురు పోలీసులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, వేతనాలు పెంచాలని, 15 ఏళ్ళు సర్వీసుగల వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ సుమారు 300 మంది పోలీసులు కమిషనర్ కార్యాలయానికి పికెటింగ్ చేశారు.

పోలీసులు సమస్యలను పరిష్కరించగలమని హోంమంత్రి శ్రీ సి. జగన్నాథరావు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

విశాఖ, విజయవాడల్లో 27 న శెలవు దినం

అధ్యక్ష పదవికి అర్స్ రాజీనామా

హైదరాబాదు, ఆగస్టు 24:

విశాఖపట్నం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్లకు శనివారం 27వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ప్రభుత్వోద్యోగులు తమ వోటు హక్కు వినియోగించుకునే నిమిత్తం విశాఖ, కృష్ణా జిల్లా కలెక్టర్లు స్థానికంగా సెలవు ప్రకటించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఫ్యాక్టరీలలో పని చేసే వారికి జీతంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 24:

అరసు కాంగ్రెస్ అధ్యక్ష పదవినుండి తప్పుకోవాలని శ్రీ దేవరాజ అరసు నిర్ణయించుకున్నారు. ఆయన తమ రాజీనామాను అ. కాం. కార్యవర్గ సమావేశానికి సమర్పించారు.

అయితే రేపటి వరకు కార్యవర్గం ఆయన రాజీనామాపై నిర్ణయాన్ని వాయిదా వేసింది.

సాయంత్రం కార్యవర్గ సమావేశంలో శ్రీ అర్స్ తమ రాజీనామా పత్రాన్ని చదివారు. సభ్యుల కోరికపై సమావేశాన్ని నిర్వహించేందుకు ఆయన అంగీకరించారు.

కార్యవర్గ సమావేశం రాత్రి ప్రొద్దుపోయే దాకా జరిగింది. ఫలితం కాలేదు. కొత్త పేరుతో పార్టీ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నిలుపుకునేందుకు అనుకూలంగానే కార్యవర్గంలో వీక్షాభిప్రాయం రూపొందుతున్నట్లు కనిపిస్తుంది.

పలువురు పి. సి. సి. అధ్యక్షులు, ఎం. పి.లు 50 మంది కార్యవర్గ సభ్యులు నేటి సమావేశానికి హాజరయ్యారు.

ఇం. కాం.లో చీలికలూ లేవు జనతా పార్టీలో చీలికలూ ఉన్నవి కూడా కార్యవర్గ సమావేశం ముందున్నాయి. కార్యవర్గ సమావేశం రేపు కూడా కొనసాగుతుంది.

భారత్ ఆందోళన: అమెరికా జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 24:

అమెరికా ఆధునాతన ఆయుధాలను పాకిస్తాన్‌కు సప్లయి చేయడం తన ఇండియా పోలీకి భారతీయులకు, ఫలితంగా ఈ ప్రాంతం దేశాల అభివృద్ధి ఆశలకు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా అధ్యక్షుడు ప్రత్యేకదూత శ్రీమతి జీన్ జె. కిర్క్‌పాట్రిక్ (ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నప్పుడు ఆందోళనను వెల్లడించింది.

భారత్ ప్రయోజనాలకు సంబంధించి "సైనికపరమైన" అని, అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాలు విక్రయించడం వల్ల భారత్ భద్రతకు ముప్పుకలదని, సరిహద్దు రక్షణ సేనగా తనిఖీని, కాంటీకీకుల సమస్యను ఎదుర్కొంటున్న పాకిస్తాన్‌కు అమెరికా సహాయం చేస్తోందని శ్రీమతి పాట్రిక్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అమెరికా ఆధునాతనశాలను అంతగా సమర్థించుకోవడం గురించి, వాటికి సహాయం చేయడం లేదనే పట్టు కట్టుకథ అని అమె అన్నారు. తన విధానాన్ని వక్కాణించారు. అమెరికా ఆయుధాలను సమకూర్చడంవల్ల ఉపఖండం భద్రతపై వ్యతిరేక ప్రభావం పడుతుందని, యిది చారిత్రిక అనుభవమని ప్రధాని చెప్పారు.

తరువాత శ్రీమతి పాట్రిక్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో మహిళలతో సమావేశంలో జరిగే అధ్యక్షురాలు సమావేశం సందర్భంగా శ్రీమతి గాంధీ, శ్రీ రీగన్ సమావేశం జరుపవచ్చని సూచించారు.

శ్రీ రీగన్ శుభాకాంక్షలను శ్రీమతి గాంధీకి శ్రీమతి పాట్రిక్ తెలియజేశారు.

భారత్ ప్రయోజనాలకు విరుద్ధమైన "సైనికపరమైన" అని, అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాల

జ్యోతిషము

అద్భుత జీవితమున్నదా? 12 వెలోల్లో వృత్తి వ్యాపారం, ఉద్యోగం, స్త్రీసుఖం వగైరాలు (వాసి4.25కు పి.పి.పంపుతాను.పువ్వాడేరు, వయస్సు,వాసి,సెక్షం,పేరు (వ్రయండి. ఎం.వరిష్,జ్యోతిష్యపితామహ పేటు, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రయినింగ్,

పత్రికా ప్రకటన

పింటింగ్ గ్రూప్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, సెప్టెంబర్, 1981

1981 ఆగస్టు 25 వ తేదీ నుండి నిర్వహించవలసిన ప్రింటింగ్ గ్రూప్ యొక్క పరీక్షలుఅభ్యర్థుల కోరిక మేరకు 15—9—81 నాటికివాయిదా వేయబడినవి. మార్చబడిన టైమ్ టేబుల్‌ను యీ పరీక్షలకు హాజరగు ఉద్యోగుల ఎరుక నిమిత్తమై రాష్ట్రంలో గల అన్ని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లకు త్వరలో పంపబడును.

సెక్రటరీ,
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రయినింగ్ (ఏ.పి.)
హైదరాబాదు
DIPR No. 1250/C2/Advt/81

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

నువ్వులు ధర పెరుగుదల, పెసలు తగ్గుదల

హైదరాబాదు, ఆగస్టు 24:

తెలంగాణ ప్రాంతంలోని వివిధ మార్కెట్లలో ఈ వారాంతంలో వ్యవసాయోత్పత్తుల క్వింటాల్ ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి :—

ధాన్యం

వరంగల్‌లో ధాన్యం మసూరి రకం రు. 167 నుండి రు. 172కి పెరిగాయి. ఖమ్మంలో రు. 168కి అమ్మాయి. వరంగల్‌లో హంసలు రు. 147 నుండి, రు. 151కి, భువనగిరిలో రు.155.90 పైసల నుండి రు. 156.10 పైసలకు, బాదేపల్లిలోరు. 155 నుండిరు.156.70 పైసలు ఎక్కువకు అమ్మాయి.

బియ్యం:

హైదరాబాదులో బియ్యం సంబారు రకం పాతవి రు. 300 నుండి రు.315కి, కొత్తవి రు. 230 నుండి రు. 238కి పెరిగాయి. మసూరి పాతవి రు. 293 నుండి రు. 296కి పెరగగా, కొత్తవి రు. 225 వద్ద స్థిరంగా వున్నాయి. హంసలు పాతవి రు. 245 నుండి 247కి కొత్తవి రు. 225 నుండి రు. 227కి పెరిగాయి.

జొన్నలు:

హైదరాబాదులో జొన్నలు తెల్లవి రు. 216 నుండి రు. 214కి తగ్గాయి వరంగల్‌లో పచ్చవిరు. 171కి అమ్మాయి. హైదరాబాదులో రు. 158 నుండి రు. 159కి పెరిగాయి. ఖమ్మంలో రు. 164 వద్ద స్థిరంగా వున్నాయి.

గోధుమలు:

హైదరాబాదులో బన్సీ గోధుమలు రు. 253 నుండి రు. 260కి, పర్భతి గోధుమలు రు. 215 నుండి రు. 220కి పెరిగాయి.

కందులు:

వరంగల్‌లో కందులు రు. 350 నుండి రు. 342 కి తగ్గాయి. ఖమ్మంలో, రు. 354 వద్ద స్థిరంగా వున్నాయి.

పెసలు

హైదరాబాద్‌లో పెసలు రు. 400కి అమ్మాయి. వరంగల్‌లో రు. 366 నుండి నుండి రు. 340 కితగ్గాయి. భువనగిరిలో, రు. 365 నుండి రు. 335కి తగ్గాయి ఖమ్మంలో రు. 301 నుండి రు. 344కి పెరిగాయి.

శనగలు:

హైదరాబాదులో సెనగలు రు. 460 వద్ద స్థిరంగా వున్నాయి. వరంగల్‌లో రు. 440కి అమ్మాయి.

వేరుశెనగలు :

వరంగల్‌లో వేరుసెనగలు పాతవి రు. 510 నుండి రు. 505కి తగ్గగా, బాదేపల్లిలో రు. 517 నుండి రు. 521కి పెరిగాయి. వరంగల్‌లో కొత్తవిరు. 333 నుండిరు.251కి,బాదేపల్లిలో రు. 370.25 నుండి రు. 352.55కి తగ్గాయి.

ఆముదాలు

హైదరాబాద్‌లో ఆముదాలు రు. 320 నుండి రు. 317కి, ఖమ్మంలో రు. 307 నుండి రు. 300కి,బాదేపల్లిలో రు. 308 నుండి రు. 307.50 పైసలకు తగ్గాయి వరంగల్‌లో రు. 290 వద్ద స్థిరంగా వున్నాయి.

నువ్వులు:

హైదరాబాదులో నువ్వులు రు. 650 నుండి రు. 700కి పెరిగాయి.

మిర్చి.

హైదరాబాదులోమిర్చి సన్నవిరు. 850 వద్ద స్థిరంగా వున్నాయి. ఖమ్మంలో కూడా రు. 1250 వద్ద స్థిరంగా వున్నాయి. వరంగల్‌లో రు. 1155 నుండి రు. 1160కి పెరిగాయి. హైదరాబాద్‌లో పట్టిరకం రు. 530 వద్ద స్థిరంగా వున్నాయి.

పసుపుకొమ్ములు :

హైదరాబాదులోపసుపుకొమ్ములుపాడుగు రకం రు. 210 వద్ద స్థిరంగా వున్నాయి. వరంగల్‌లో రు. 200 నుండి రు. 246కి పెరిగాయి. హైదరాబాద్‌లో పట్టిరకం రు. 265 నుండి రు. 280కి పెరిగాయి. వరంగల్‌లో కూడా రు. 202 నుండి రు. 246 కి పెరిగాయి.

ఉల్లిపాయలు :

హైదరాబాదులో ఉల్లిపాయలు రు.80 నుండి రు. 85కి పెరగగా, వరంగల్‌లో రు. 119 నుండి రు. 107కి తగ్గాయి.

చింతపండు :

హైదరాబాదులో చింతపండు వెల రు. 600 వద్ద స్థిరంగా వున్నది.

4 నాటుబాంబులు స్వాధీనం

హైదరాబాదు, ఆగస్టు 24:

వరంగల్ జిల్లా మహబూబ్ బస్టాండ్ వద్ద నిలిచి వున్న జె. రాజుకోటిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 4 నాటుబాంబులు స్వాధీనం చేసుకున్నారు.

పత్రిక ఉన

నందికొట్కూరు డి॥ము॥ కోర్టులో

O. S. 466/80

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందికొట్కూరు. —వాది

1) బోరు నాగన్నక/oరాముడు సకినా మిలా,నాపురం,ఆలంపూరు(తాలూక)
2) కమ్మాపెద్దపుల్లారెడ్డిక/oసుబ్బారెడ్డి
3) వంగూరు శేషి రెడ్డి
క/o నాగిరెడ్డి —ప్రతివాదులు

పై నెంబరులోవాది ప్రతివాదులపైన బాకీ వసూలు నిమిత్తం పై దావా దాఖలు చేసి యుంటున్నారు. సదరు వివరం 1 వ ప్రతివాదికి తెలియజేయుటకు గాను 31.8.81 వ తేదీ వాయిదా యున్నది. కాన సదరు 1 వ ప్రతివాది పై తేదీ ఉదయం 10గం.లకు పై కోర్టులో హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకోవచ్చును. లేని యెడల తమ పరోక్షములో తీర్మానించబడును.

వాయిదా— 31—8—81
యన్. రామకృష్ణయ్య,
వాది తరపు అడ్వకేటు.
నందికొట్కూరు.

ప్రకటన

టెక్నికల్ ఎడ్యుకేషన్

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌వారిచే నడుపబడుచున్న అగ్రికల్చర్, టెక్నికల్ అండ్ ఎంప్లాయిమెంట్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు తెలుగులోశిక్షణ కనీసము 8వ తరగతి పాస్‌కావలెను. ఈకోర్సులు పాస్‌అవారు, హైస్కూలుపాండు, పంచాయితీ సమితులలోను, అగ్రికల్చర్‌డిపార్టుమెంట్‌లోను నీల్డుమెన్‌గను, క్రాఫ్ట్ టీచర్స్‌గను, టెక్నికల్ టీచర్స్‌గను పనిచేసి నెలకు రు.550లు జీతం పొందవచ్చును. పాస్‌గ్యారంటీ. పూర్తి వివరములకు అప్లికేషన్స్‌కు రు.3.00 ఎం. ఒ. చేసి పొందవచ్చును.

Principal, S.R.T. Institute,
Razole, E.G.Dt., (A.P.)

కిష్కింధా కాండ
యామిజాల పద్మనాభస్వామి

32 వ సర్గ

వ ఖ్యస్తే మమ్రతాపో
లక్ష్మణా న్నాపి రాఘవాత్
మిత్రం త్వస్థాన కుపితం
జనయత్యేవ సంభ్రమమ్ 6

రామునివల్ల గాని, లక్ష్మణుని వల్లగాని భయంలేదు. నిష్కారణముగా వాపై ఎందుకు కోపం వచ్చింది మిత్రుడికి అని నాకు కలతగా ఉంది.

(ప్రస్తుతం లక్ష్మణుడు ఎంత కోపముగా ఉన్నా శ్రీరాముని అంటే తప్పులను మరిచి ఆప్యాయముగా అభయమిచ్చి చేరతీసుకునే మహానుభావుడు రాముడు. అన్న మాట జవదాటని తమ్ముడే లక్ష్మణుడు. కాబట్టి నాకు ఏదో అపాయం జరుగుతుందని భయమేమి లేదు అని సుగ్రీవుని అభిప్రాయం)

సర్వథా మకరం మిత్రం
దుష్కరం ప్రతి పాలనం
అనిత్యత్వా చ్చ చిత్తానాం
ప్రీతి రల్పేపి విద్యతే 7

మిత్రుణ్ణి సంపాదించడం చాలా తేలిక. ఏలాటి వైషమ్యాలూ కలగకుండా ఆ మిత్రుణ్ణి కాపాడుకోవడం చాలా కష్టం. మనస్సు వివిధ విషయాలలో పనిచేస్తూ ఉన్నందు వల్ల స్థిరత్వం ఉండదు. ఆ కారణముచే స్వల్పదోషం పొడమాపినా ఆదరం చెడిపోతుంది.

అత్యాఒనిమిత్తం రామేణ
త్రస్తా ఒ హంతు మహాత్మనా
యన్మ మోపకృతం తత్కిం
ప్రతికర్తుం న తిన్మయా 8

అది అలాగు ఉండనీ. అంతటి మహానుభావుడు రాముడు ఏ కారణం లేకనే నాపై కినుక వహించాడంటే మరి భయపడక సంతోషముగ ఉండడం ఎలాగు? దేని తనకు ఆలాటి ప్రత్యుపకారం చెయ్యలేనంత ఉపకారం చేశాడు నాకు.

(ఆలాటి ఉపకారశీలి అయిన మిత్రుడికి కోపం వచ్చే తప్పు నేను ఏమిచేశాను?)

—సుగ్రీవేణైవ సుక్తస్తు
హనుమాన్ హరిపుంగవః
ఉవాచ స్వేన తర్కేణ
మధ్యే వానర మంత్రిణామ్ 9

ఈ నాలుగు మాటలూ అని సుగ్రీవుడు వూరుకున్నాడు.మంత్రులు మాటాడలేదు. వారిలో వున్నాడుగా బుద్ధిమద్వరిష్ఠుడు హనుమంతుడు తన వూహతో అన్నాడు.

—:భయపడకు:—

-సర్వథావైత దాశ్చర్యం
యత్త్వంహారిగణేశ్వర !
న విస్మరసి సుప్రీతిం
ఉపకారం కృతం శుభమ్ 10

కపిరాజా! ఆశ్చర్యపడ నవసరం లేదు. రాముడు హృదయ పూర్వకమైన ప్రేమతో నీకు చేసిన ఉపకారం నువ్వు మరువ లేదు. (మరువలేవు)

(సశేషం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్,
ఏ. పి, హైదరాబాద్

Rc. No, 7595/A. 1A/ESI/81 తేది 12—8—81

నోటిఫికేషన్

1—10—1981 నుండి ప్రారంభించి 30—9—1982 వరకు గల ఒక సంవత్సరం కాలమునందు యీ క్రింద వివరించిన విధంగా ఫ్రేములు మరియు అద్దములు (లెన్సెస్) సప్లయి చేయుటకుగాను డూప్లికేటువందు సీలుపేపరు టెండర్లు కోరబడుచున్నవి.

ఫ్రేములు (FRAMES)

1. నికెల్ రవుండ్, 2. ప్లాస్టిక్ ఫ్రేమ్
3. ఎసిటేట్ ఫ్రేమ్ 4. నైట్రేట్ ఫ్రేమ్

లెన్సులు

1. కాంటాక్టు లెన్సులు (కుడి లేదా ఎడమ)
2. కాంటాక్టు లెన్సులు (రెండు కండ్లకు)
3. O/P త్రైపాకల్ (రెండు కండ్లకు కాంటాక్టు లెన్సులు
4. O/P కాంటాక్టు లెన్సులు (కుడి లేదా ఎడమ కంటికి)
5. O/P బైఫాకల్ P/జువర్ (6) O/Pబైఫాకల్ జువర్/జువర్
7. wt. క్రిప్టాక్ (Kryptok) ప్లానో/జువర్
8. wt. క్రిప్టాక్ (Kryptok) జువర్/జువర్
9. ప్రాస్వర్ధిష్ట మరియు బూరదృష్టి కొరకై సింగిల్ విజన్ లెన్సులు
2. అనుమతి పొందిన కాంట్రాక్టరులు నేత్రవైద్యనిపుణులు, ఐ. ఎస్. ఐ.ఆమోదితి సనత్‌నగర్ వారిచే జారీ చేసిన ఇంటెన్స్/ప్రిస్క్రిప్షన్ మీద సూచించబడిన, ఇ. ఎస్. ఐ. హాస్పిటల్, సనత్‌నగర్ వారిచే కౌంటర్ సంతకం చేసిన వాటి ప్రకారం సప్లయి చేయవలసి వుండును. బిల్లులను సరిగా రసీదు వ్రాసి డైరెక్టర్ ఆఫ్ ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ వారికి దాఖలు చేసి, చెల్లింపు చేయుటకై ఇ. ఎస్. ఐ.ఆసుపత్రి సనత్‌నగర్ వద్దగల స్టాక్ రిజిస్టర్ నందు ఎంటర్ చేయవలెను.
3. ఈ కాంట్రాక్టు 1—10—1981 నుండి మొదలుకొని 30—9—1982 వరకు ఒక ఏడాది కాలం వుండును.
4. కొటేషన్‌లు అంగీకరించినట్లు సమాచారం అందిన పిదప సప్లయిదారుడు ఒక సం. కాలం కొటేషన్‌నందు అంగీకరించిన రేట్లు ప్రకారం సరుగ్రిని సప్లయి చేయుటకు అంగీకారాని తెలియపరచుటకై రు. 5 విలువ గల నాన్— జుడీషియల్ స్టాంపు పత్రముల మీద ఒప్పందపు బాండును యివ్వవలెను.
5. నీలుచేసిన కొటేషన్లు గల కవరు మీద డా. టి. ఎస్. సంఘి, డైరెక్టర్, ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్, నెం. 3—4—756/1 బర్కత్‌పురా, హైదరాబాద్ వారి చిరునామాకు 18—9—1981 నాటికి చేరునట్లు పంపవలెను.

(సం) టి. ఎస్. సంఘి.
డైరెక్టర్ ఆఫ్ ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్.
DIPR No. 1243/C2/Advt/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల (రహదారులు & భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) కార్యాలయము, నేషనల్ హైవేస్ సర్కిల్, ఎర్రమంజిల్, హైదరాబాదు 500481.

చిట్ టెండరు నోటీసు నెం. 3/81-82 తేది 19—8—1981

ఈ దిగువ పనులు చేయుటకు ప్రతి పని కెదురుగా తెల్పిన తరగతిలో రిజిస్టరైవున్న కాంట్రాక్టర్లు పేరు గాంచిన సంస్థలు మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్. హెచ్. సర్కిల్ హైదరాబాద్ వారిచే అనుమతి పొందిన కాంట్రాక్టర్లనుండి సీల్ వేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్&బి) ఎన్. హెచ్. లేదా వారిని నియమించబడిన ఏదేని అధికారిచే తీసుకొనబడును. అధికారం పొందిన టెండరుదారులు తమ సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్. హెచ్. సర్కిల్, హైదరాబాద్‌లో ఉంచబడివున్న టెండరు పెట్టెలో 29—9—81 తేదీ మ. 3 గం. కు లేక అంతకు ముందుగా దాఖలు పర్చవలెను. సదరు టెండరు అదే దినమున మ. 3—30 గం.లకు హాజరు కాగోరు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	పని మంజూరు విలువ	కాంట్రాక్టు స్వభావం	టెండర్లు పెట్టుటకు అర్హుడైన కంట్రాక్టర్ల తరగతి	టెండరులో అంచనా విలువలో 1½% సొమ్ము నకు చలాను లేదా క్రాస్ చేయు బిడ్ డిమాండు డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను	అగ్రిమెంటు సమయంలో కాంట్రాక్టు విలువలో 1% సొమ్ముకు సమానమైన మొత్తాన్ని జమకట్ట వలెను	అదనపు & దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్ల మొత్తం	పని పూర్తి గడువు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో చేరి	దరావతు సొమ్ము మరియు టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఏ. ఇ. ఇ. (ఆర్&బి) కి జమకట్ట వలసిది	టెండరు షెడ్యూళ్లకు దరఖాస్తులు చేయుట కు ఆఖరు తేది	టెండరు షెడ్యూళ్లు జారీ చేయు తేది
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1.	NH7 హైదరాబాద్—కర్నూలు రోడ్డు యొక్క మీ.43 (ఎం.25/బి) నందుగల బ్రిడ్జి ని పునర్నిర్మించుట. (జాబ్ నం. A/A—22/AH7(రెండు పిలుపు)	రు. 5.50 లక్షలు	ఎల్. ఎస్.	IIవ తరగతి మరియు అపైన	రు. 8250	రు. 5500	ఎస్.ఎస్.డి.& ఎ.ఎస్.డి. క్రింద బిల్లుల నుండి 7½% రాబట్టుకోబడును	1 సం.	రు. 104.50	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్.&బి.) ఎన్.హెచ్. డివిజన్ హైదరాబాద్	14.9.81	23.9.81 నుండి 24.9.81 వరకు
2.	NH7 హైదరాబాద్—కర్నూలు రోడ్డుయొక్క కిలో మీ.140 నుండి 162 వరకు ప్రత్యేక మరామత్తులు మరియు రెన్యువల్స్ (3వ పిలుపు)	4.50 లకలు	డిటో	3వ తరగతి మరియు అపైన	6750	4500	డిటో	6 నెలల	104.50	డిటో	డిటో	డిటో

1. టెండరు డాక్యుమెంట్లు సప్లయికై దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) ఎన్. హెచ్. సర్కిల్ ఎర్రమంజిల్ ఆఫీసు కాంపౌండ్, హైదరాబాదు—500481 వారి చిరునామాకు పంపవలెను.
2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును యీ క్రింది హెడ్ ఆఫ్ అకవుంటునకు ప్రభుత్వ ఖజానాందుగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు వాటి బ్రాంచీలయందు పైన చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) సెంట్రల్ హైవేస్ డివిజన్ వారి పేర్న జమ కట్టి లేదా పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర్న రోడ్లైన షెడ్యూలు బ్యాంకునుండి డిమాండు డ్రాఫ్టును పొంది, సదరు చలాను లేదా డిమాండు డ్రాఫ్టును టెండరు షెడ్యూళ్లకై పంపు దరఖాస్తునకు సరియైన విధంగా ఎండార్సు చేసి పంపవలెను. లొక్కము లేదా చెక్కులు అంగీకరింపబడవు

హెడ్ ఆఫ్ అకవుంట్:—"882 Cash remittances and adjustments between officers rendering accounts to the same Accountant General, P. W. remittances III — other remittances (b) items adjustable by P W amount towards cost of tender documents."

3 టెండరు షెడ్యూళ్లకై పంపు ప్రతి దరఖాస్తుతోపాటు పైన తెలిపిన తరగతిలో రిజిస్టర్డు కాంట్రాక్టరుగా రిజిస్టరైన నిదర్శనమును జత పర్చి పంపవలెను
4. ప్లాన్లు మరియు స్పెసిఫికేషన్లలోగల టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింది సంతకందార్ల కార్యాలయంనుండి పైన తెలిపిన తేదీల యందు కార్యాలయము పనివేయు వేళలలో పొందవచ్చును.
5. ధరావత్తు సొమ్మును ఈ క్రింది తెలిపిన హెడ్ ఆఫ్ అకవుంటునకు పైన తెలిపిన విధంగా నేషనల్ హైవేసు డివిజన్ యొక్క ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానందుగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పరిధిలోనికి రాగల రైలుబేరీ లేదా సబ్ రైలుబేరీనందుగాని సరియైన విధంగా చెల్లించబడిన చలానాగాని, లేదా ధరావత్తు డిపాజిట్ క్రింద పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర్న చెల్లింపబడునట్లు ఏదైనా షెడ్యూలు బ్యాంకుపై పొందిన డిమాండు డ్రాఫ్టునుగాని టెండరునకు జత పర్చి పంపవలెను. చెక్కులు అంగీకరింపబడవు

హెడ్ ఆఫ్ అకౌంట్:— '.' —advances (b) deposits not bearing interest 884 Civil Deposits, amount towards carnest money depo
6. పైన తెలిపిన తేదీల తరువాత అందుకొనబడు దరఖాస్తులు గమనింపబడవు.
7. టెండరు షెడ్యూళ్ల పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ల ఖరీదు క్రింద అందుకొనబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి చెల్లింపబడదు. లేదా తరువాత పిలుపులకు లేదా ఇతర పనులకు సరిపెట్టబడదు.
8. టెండరు షెడ్యూళ్లయందు స్పష్టపర్చిన విధంగా ధరావత్తు సొమ్ము డిపాజిట్‌ను సరియైన విధంగా లేకుండా అందుకొనబడు టెండర్లను ఖచ్చితంగా తిరస్కరింపబడును.
9 ఏదైన అవాంతర పరిస్థితులలో టెండర్లు అందుకొనబడుటకు నిర్ణయించిన తేదీనాడు కార్యాలయం మూసివేయబడినపుడు టెండర్లు ఆ తరువాత పని రోజులలో నిర్ణీత వేళలలో అందుకొనబడును.
10. టెండరు పెట్టుటకు అర్హత్వగల బయట రాష్ట్రాలయందు గల టెండరుదారులు ధరావత్తు సొమ్మును పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర్న ఏదైనా షెడ్యూలు బ్యాంకులనుండి లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పైనగాని క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లింపవలెను.
11. ఏ కారణం తెలుపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు హక్కును సూపరింటెండింగ్ ఇంజనీరు ఎన్. హెచ్. హైదరాబాదువారు రిజర్వుచేసికొనియున్నారు.
12. పైన చెప్పిన ధరావత్తు సొమ్ము తాత్కాలికమైనది. అవసరమైన పక్షంలో బప్పందం కుదుర్చుకొనే సమయంలో అదనపు ధరావత్తు సొమ్ము టెండరుదారుడు చెల్లించవలసి ఉంటుంది.

(సం) ఎస్. ఎన్. హూదా,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి), ఎన్. హెచ్ సర్కిల్, హైదరాబాదు.
DIPR No. 1247/C2/Advt/81

మనోహరిణి

1. వరకట్నం : పెళ్లాడకి పంటి హైందవ సమాజమునకు విష భాండమువలె వున్నది.
2. వర్ణాంతర వివాహాలు : అస్పృశ్యతను నిర్మూలించును.
3. ప్రేమ వివాహాలు : మోహ పోవటానికి బాగా వీలుంది.
4. నేటి సినిమాలు : మంచికన్న చెడు ఎక్కువ వుండి మన జ్ఞానాన్ని సశింపచేయుచున్నవి.
5. నా అభిమాన నటి : విజయ నిర్మల.
6. నా అభిమాన నటుడు : కృష్ణ.
7. దేవుడు : కష్టాలలో గుర్తు వచ్చే ఒకే ఒక అప్పుడు.
8. మన నవలలు : అడ్డదారులు తొక్కడానికి దారి చూపించే గైడ్సు.
9 నా అభిమాన రచయిత్రి : పి. ఆనందరావు.
10. నా అభిమాన రచయిత : యండమూరి వీరేంద్రనాథ్.
11. నేటి రాజకీయాలు : నాటకాలు వేస్తేనవారు డబ్బు సంపాదించటానికి ఉపాధి కల్పించే పథకం.
12 నా అభిమాన రాజకీయ నాయకురాలు : ఇందిరాగాంధి
13. నా అభిమాన రాజకీయ నాయకుడు : కీ.శే. జవహర్‌లాల్ నెహ్రూ.
14. నేటి వెలలు: నేటి వెలలు అనాలంలో కూడ కనిపించకుండా వున్నాయి. నక్షత్రాలు కనిపిస్తాయి కాని ధరలు మాత్రం కనిపించుటలేదు.
15. నేటి విద్య : డబ్బున్న వాళ్లకి కాలేజీ పనికి, డిగ్రీలు సంపాదించటానికి ఇది కాక అజ్ఞానాన్ని సంపాదించుచున్నది.

జి. పద్మజ, హైదరాబాద్.

1. వరకట్నం : వరకట్నమున్నది అనేక కుటుంబాలని నాశం చేస్తున్నది.
2. వర్ణాంతర వివాహాలు : వర్ణాంతర వివాహాల వలన కులమత విభేదాలను తొలగించును.
3. ప్రేమ వివాహాలు : ప్రేమ వివాహాలతో ఒకరినొకరు అర్థం చేసుకొని సుఖ జీవనం గడుపుటకు వీలుంటుంది.
4. నేటి సినిమాలు : నేటి సినిమాల కంటే ఆనాటి తోలుబొమ్మలాటలోనే నీతి చెందుగా వుండేది.
5 నా అభిమాన నటి : రీనా.
6 నా అభిమాన నటుడు : ఎన్. టి. రామారావు.
7 దేవుడు : దేవుడే లేక పోతే ఈ సమస్యలే లేవు.
8 మన నవలలు: నవలలు నవలలే గాని అవి పరులకు ఉపయోగ పడటంలేదు
9 నా అభిమాన రచయిత్రి :—
10 నా అభిమాన రచయిత : ఎల్. పి. చంద్ర
11 నేటి రాజకీయ నాయకులు: పదవులకోసం పాకులాడుతున్నారే తప్ప ప్రజల పాట్లను చూడటంలేదు
12 నా అభిమాన రాజకీయ నాయకురాలు: అభిమానాలపందుకు నే రాజకీయ నాయకురాలు వేరు లేదు.
13 నా అభిమాన రాజకీయ నాయకుడు : కీ. శే. నెహ్రూ.
14 నేటి వెలలు : కష్టపడిన వాడు బాలాలో కడుపు నిండా తిండి తినడానికి దూరమై పోతున్నాయి వెలలు.
15. నేటి విద్య : నేటి విద్యావిధానం కంటే విద్యలేని వారే ఎంతో నీతిగా బ్రతుకుతున్నారు.

పి. పార్వతి, ధర్మవరం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
చీఫ్‌కంట్రోలర్ ఆఫ్‌స్టోర్స్‌వారి కార్యాలయం,
ముషీరాబాది, హైదరాబాద్-500020

No. COS(CON)/D1S/55-11/80-SPD

హైదరాబాదు, విజయవాడ, కడప & కరీంనగర్ వద్దగల స్క్రాప్ సామగ్రి

(స్క్రాప్ సామానులు హైదరాబాదువద్ద మాత్రమే)

టెండరు-కమ్—వేలం అమ్మకం

1. టెండరు కమ్-వేలం క్రింద గల అయిటములు

పిస్టన్లు, రేడియోటర్లు, బేరింగలు, క్రాస్ నీల్ పినియన్స్, క్లచ్ డ్రివన్ డిస్కులు ఆర్. ఎం ఐ. పార్టులు, అల్యూమినియం పాత (76,360 కేజీలు సుమారుగా) మరియు క్రొత్తకట్టింగులు, అల్యూమినియం ఇండల్ కట్టింగులు, ట్యూబులు, ఖాళీ ఇంజన్ ఆయిల్ బేరల్సు (205 లీటర్ల కెపాసిటీ) హైవేలీ పావ్‌సింగ్ హబ్బాలు, (ఎఫ్ & ఆర్) బ్రేక్ డ్రమ్ములు—కాపర్ మరియు బ్రాస్— బ్రైస్ షేవర్ కట్టింగులు, ఎం. ఎస్. స్క్రాప్, మరియు ఎం. ఎస్. స్ప్రింగ్ బ్లేడులు వగైరా.

2. వేలం క్రింద గల అయిటములు

అల్యూమినియం అలాయ్, ఫిల్టర్ ఎలిమెంట్ ఎలక్ట్రికల్ పార్టులు, వివిధ సైజులలో ఖాళీ సీసాలు, పినియన్ షాఫ్టులు, స్ప్లిన్స్, మెయిన్ షాఫ్టులు, టూల్స్, టార్పాలిన్స్, కాన్వాస్—బోర్డు బ్లాకులు, ప్లాస్టిక్ షేవర్, రబ్బర్ పార్టులు—ప్యూయల్ ఆయిల్ పైపులు, నేస్టీ షేవర్, పంక్చర్, (స్క్రాప్ తీత్ వుడ్, పురిగేర్ బాక్సు, సిలిండర్ హెడ్స్, ఎఫ్& పి. స్పేరులు, బస్ బాడీలు, వగైరా.

పై సామగ్రిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ యొక్క జనరల్ మేనేజర్ వారి ఉత్తర్వుల ప్రకారం "ఉన్నది ఉన్న చోటనే" వున్న విధంగానే యీ క్రింది చూపిన విధంగా అమ్మకంనకు చూపెట్టబడుతున్నవి.

18&19 సెప్టెంబరు 1981—(స్క్రేప్ మెటీరియల్స్)—రాజామండ్రివేపురం, కడప
21&22 సెప్టెంబరు 1981— —డిటో— విద్యాధరపురం, విజయవాడ
24&25 సెప్టెంబర్ 1981— (స్క్రేప్ మెటీరియల్స్)&(స్క్రాప్‌వాహనములు— హైదరాబాద్ ఉప్పల్, రాణిగంజ్, మెట్టుగూడా & ముషీరాబాద్
28&29 సెప్టెంబర్ 1981—(స్క్రేప్ మెటీరియల్స్) —కరీంనగర్.

టెండరు ఫారములు తీరిగి యివ్వబడని రు. 10—45 (అక్షరాల పది రూపాయలు నలబది అయిదు పైసలు మాత్రం) ను లొక్కింగా గానీ, లేదా రు. 14—(అక్షరాల పదునాలుగు రూపాయలు మాత్రం) మనియార్డరు ద్వారా గానిచెల్లించి అవసరమైన చోట్ల స్టోర్స్ ఆఫీసర్, (డిస్పాబల్స్) ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారినుండి లేదా విజయవాడ కడప, కరీంనగర్ వారివద్దనుండి పొందవచ్చును.

దరావతు సొమ్ము క్రింద లాటు విలువలో 20 శాతం సొమ్మును స్క్రేప్ మెటీరియల్స్ క్రింద మరియు రు. 6,000లను వాహనముల క్రింద డిప్యూటీ చీఫ్ లెక్కౌంట్స్ ఆఫీసర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. హైదరాబాద్, విజయవాడ, కడప, కరీంనగర్ ప్రాంతాల వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో మాత్రమే టెండరుతో పాటుగా పంపవలెను. చెక్కులు, మరియు బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు. తగినంత ధరావతు సొమ్ము లేనిండా అందుకోబడినటెండర్లు తిరస్కరించబడును. డిమాండ్ డ్రాఫ్టును హైదరాబాద్ రీజియన్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పైనను, విజయవాడమరియు కడప, కరీంనగర్ రీజియన్‌లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన రిసీవ్ చేసికోవలెను.

వీడి విడిగా సీలు చేసిన టెండర్లు స్టోర్స్ ఆఫీసర్, (డిస్పాబల్స్) ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. హైదరాబాద్, విజయవాడ, కడప, కరీంనగర్ వారి చిరునామాకు వేలం జరుగు తేదీ నాడు వేలం ప్రారంభమగు సమయమునకు 1 గంట ముందుగా చేరునట్లు పంపవలెను

నూతన ఇంధన వనరుల కార్యక్రమం అమలుకు సంఘం

వైరోబి, ఆగస్టు 24.

నూతన ఇంధన వనరుల కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ప్రారంభంలో అమలులో పెట్టడానికి ఒక తాత్కాలిక సంఘాన్ని వెంటనే కొల్పాలని సమితి ఇంధన వనరుల సదస్సు నిర్ణయించింది. ఈ సంఘంలో అన్ని దేశాలకు సభ్యత్వం వుంటుంది. ఇది ఏడాది పాటు పనిచేస్తుంది. ఆలోగా వ్యవస్థీకరణ మయిన నిర్ణయాన్ని గురించి సమితిసర్వ ప్రతినిధిసభ లేదా నిర్ణయం చేయవలసి వుంటుంది. తాత్కాలిక సంఘం దాని విధులు, కార్యసాధన కార్యాచరణ గురించి ఇదివరకు మయిన నిర్ణయాలు వచ్చే సర్వప్రతినిధి సభ సమావేశం తీసుకుంటుంది.

అంతర్జాతీయ సహకార అభివృద్ధి విషయాల డైరెక్టరు—జనరల్ ప్రధానకార్యనిర్వాహకుడుగా వుంటూ ఇంధన వనరుల కార్యక్రమాలకు నిర్వహిస్తారు. ఇదిగాక విడిగా ఒక సచివాలయం ఏర్పాటవుతుంది. అందులో ఆయాప్రత్యేకాలలో నిపుణులు సభ్యులుగా వుంటారు. సర్వప్రతినిధిసభ దీనిని ఏర్పాటు చేస్తుంది.

ప్రపంచబ్యాంకు, ఇతర పెట్టుబడి సంస్థలు, సంపన్న దేశాలు ఈ ఇంధన వనరుల కార్యక్రమాలకు సహాయపడుతాయి. 77 రాజ్యాల బృందానికి సమిష్టిగా ఇవి సహాయపడుతాయి. ఇదివరకు ఇంధన వనరుల సదస్సు నిర్వహించిన ఫలితాలు ఆశించిన విధంగా లేవని వచ్చినట్టయితే,

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. శ్రావణ బహుళ ఏకాదశి
1981 వ సం. ఆగస్టు 25 మంగళవారం బహుళ ఏకాదశి రా. 12—40, అర్ద రా. 11—09, వర్జ్యం వ. 8—15 ల 9—47 కు.
1981 వ సం. ఆగస్టు 26 బుధవారం బహుళ ద్వాదశి రా. 11—04, పునర్వసు రా. 10—18, వర్జ్యం వ. 10—43 ల 12—15 కు.

ఉరులేయని యొసరించిన వరవర యుగ్రేయము తవ మవంబువకగు ధా
న్యోరులకు నవి పేయకువికి వరాయణము వరమ ధర్మవధములెల్లన్
[మహాభారతము]

శ్రీ దుర్మతి నామ సం. శ్రావణ బహుళ ఏకాదశి మంగళవారం

ప్రకాశంగారి జయంతి

రాష్ట్ర రాజధానిలో ప్రకాశంగారి 110వ జయంతి ఉత్సవాలు జరగటం వివిధంగా చూసినా సంతోషాన్ని కలిగిస్తుంది. జాతియోద్యమ పితామహులలో టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఒకరు. కొన్ని దశాబ్దాల కాలంలో స్వాతంత్ర్యోద్యమం ఎన్నో పరిణామాలు చెందింది. ప్రస్తుతం కాంగ్రెసు పేరు గట్టిగానే వినపడుతున్నప్పటికి వైఖరులు, ధోరణులు చాలా మారిపోయాయి. ఆ విభజాత్మకపు గుణం తగ్గిందని కొందరు అంటారు. ఇది నిజమే కావచ్చు కాని ప్రకాశం పంతులుగారి వంటి జాతీయ నాయకులు పీఠం మీద కూర్చుని ఉండి పోయినవారు కారు. ఆ తరంవారు సర్వం వదులుకొని దేశం కోసం కృషి చేశారు. అంత సేవలోనూ వారిమధ్య విభేదాలే లేవనటానికి వీలు లేదు. పెద్ద నాయకులలో పేదీలని గురించి ఆలోచించి నప్పుడు పండిత మోతీలాల్ నెహ్రూ, బిధాన్ చంద్రరాయి, చిత్తరంజన్ దాస్, ఆచార్య కృపలానీ, చక్రవర్తి రాజగోపాలాచారీ, పండిత జవహర్ లాల్ నెహ్రూ ప్రకాశంపంతులు పట్టాభి సీతారామయ్యగారల పేరులు జ్ఞాపకం వస్తాయి. జాతీయోద్యమానికి కాంగ్రెసుపార్టీ మూలాధారంగా ఉండేది. దీనికి తాత్కాలికంగా దూరమయి తిరిగి వచ్చిన ఇద్దరు ప్రముఖులు పండిత మోతీలాల్ నెహ్రూ టంగుటూరి ప్రకాశం పంతులుగారలు చక్రవర్తి రాజగోపాలాచారిగారు, ఆచార్య కృపలానీగారలు కాంగ్రెసునుంచి విడిపోయి దూరంగా ఉండిపోయారు. గాంధీగారి వియ్యంకుడి కృషి ఫలితంగా మదరాసులో కాంగ్రెసుపార్టీ పతనం అయింది. పండిత జవహర్ లాల్ నెహ్రూ కుమార్తె తమిళనాడు కాంగ్రెసు నాయకులతో కలహాలు పెంచుతుంది అక్కడి భారత జాతీయోద్యమానికి వ్యతిరేకంగా ఉన్న ద్రావిడ రాజకీయపక్షాల అఖండవిజయాలకి తోడు పడ్డారు. సుమారు మూడు దశాబ్దాల ముందు మదరాసులో ప్రకాశంగారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి ఎదురు తిరిగినప్పుడు అందోళన చెందినవారు ఆయన అస్తమయం అనంతరం వచ్చిన ఇటువంటి పరిణామాలని గుర్తు చేసుకొనకతప్పదు. తెలుగువారి రాష్ట్రంలో ఇప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వం వహిస్తున్న కాంగ్రెసు పార్టీ తప్ప ఇతర రాజకీయ పక్షాలకి అపకాశం లేదనిపించే పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణలో ప్రకాశం పంతులుగారు తిరిగి కాంగ్రెసులో చేరటంవలెననే ఆ రాజకీయ పక్షం గెలవగలిగింది అప్పటికి ఇప్పటికి వోటరుల వైఖరులలో మార్పులు వచ్చి ఉండాలి. నేడు కాంగ్రెసు పార్టీలో చీలికలు అప్రస్తుతం అయిపోయాయి. తమిళనాడులో కేరళలో, పశ్చిమ బెంగాలులో జనంలో కొన్ని వర్గాలు కాంగ్రెసుకి దూరమయ్యాయని భావించక తప్పటం లేదు. ఆంధ్రప్రదేశిలో ఇంటువంటి వర్గాలకి చెందినవారు శ్రీమతి గాంధీకే తమ వోటు వేస్తున్నారు. ఒకప్పుడు గాంధీగారు, సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిత జవహర్ లాల్ నెహ్రూకి ఎదురు తిరిగిన కాంగ్రెసువారు ఉండేవారు ప్రస్తుతం అటువంటివారు ఆంధ్రప్రదేశ్‌లో కనిపించరు. కాంగ్రెసు లోపలా, బయటా కూడా అనుచరులలో చిన్న వారే కనిపిస్తారు. అసలు ప్రవత్తిసిద్ధాంతానికి రాజకీయాలలో సాధారణంగా కనిపించని విలువ వచ్చేసిందంటే అక్షేపణ ఉండదు ఇంత లోంగుబాటు వాతావరణంలోనూ తెలుగువారి రాష్ట్రంలో కావలసినన్ని చీలికలు కనిపిస్తూనే ఉంటాయి. తెలుగువారి రాష్ట్రంలో తెలుగుకి ఉండతగినంత గౌరవం లభించడం లేదని ఎందరో బాధపడుతూ ఉంటారు. కలకత్తాలో బెంగాలీకి కాని, మదరాసులో తమిళానికికాని, బొంబాయిలో మరాఠీకి కాని ఉన్న స్థానం రాష్ట్ర రాజధానిలో తెలుగుకి లేదు. ప్రకాశం పంతులుగారి ఇంటి పేరే కల నేటి ముఖ్యమంత్రి జయంతి ఉత్సవం సందర్భంలో అన్న మాటలు కొన్ని ఈ పరిస్థితిని చూసి వ్యథ చెందే వారికి కొంత ఆశ కలిగింపేట్టు ఉన్నాయి. టంగుటూరి ప్రకాశం పంతులుగారు దేశానికి ఎన్నో విధాలుగా సేవచేశారు. ఆయన పేర ఈ రాష్ట్రంలో తెలుగుకి ఉన్న స్థానం మరింత ఉన్నతం కావటం ఎంతయినా సముచితంగా ఉంటుంది.

బంగ్లాదేశ్ మాజీ వైమానిక దళాధిపతి అరెస్టు

ఢాకా ఆగస్టు 24 :
మాజీ బంగ్లాదేశ్ వైమానిక సిబ్బంది అధిపతి ఎయిర్ వైస్ మార్షల్ తవాబ్ ఖాన్ ఆపీతి ఆరోపణలపై అరెస్టు చేయబడినట్లు అధికారవర్గాలవి రుచెప్పారు.

శ్రీ తవాబ్‌ఖాన్ బదేళ్ళు ప్రవాస జీవితాన్ని గడిపి స్వదేశానికి తిరిగివచ్చారు. ఆయన ఇక్కడకు వచ్చి 24 గంటలు పూర్తికాక ముందే అరెస్టు అయ్యారు. 1976లో ఆయనను దేశంనుండిబహిష్కరించారు. ప్రభుత్వంపై హైకోర్టులో రిట్ వేసి ఆదావాలో గెలిచిఆయనస్వదేశంతిరిగి వచ్చారు. ఆయన వయసు49సంవత్సరాలు.

"దేశంలో కొత్త రైలు మార్గాలు"

పనిచేయడంలో అందరికి అందుబాటులో గల ప్రయాణ సాధనాలు రైళ్ళు. భారతీయరైల్వేలు అతి పెద్ద రవాణా వ్యవస్థలో ఒక్కటి.

ప్రస్తుతప్రణాళికా కాలంలో దేశంలో గల మారుమూల ప్రాంతాలను ప్రధాన కూడలులతో, కలుపుచూ,నరికొత్త రైలు మార్గాలువేసేబృహత్తర పథకాలఅమలు పరుస్తున్నారు. ప్రస్తుత 1981లో క్రొన్ని రైలు మార్గ నిర్మాణాలు పూర్తి కావచ్చాయి.1981—82లోమరో22 కొత్త రైలు మార్గాలు వేసేందుకు సంబంధించిన సర్వేపనులు, 13 రైల్వే గేజ మార్పు పథకాలుఅమలు పరిచేందుకునూ మరియు రైళ్ళు మరింత వేగంగా పోయేందుకు రైలు మార్గాలను విద్యుదీకరణచేసేందుకు నిర్ణయంతీసుకున్నారు.

నూర్వమానసంవత్సరంలోబీలినగర్-వల్లగొండ,రోటక్-భివాని, జాఖాపూర్—ముఖిండా, పాన్పి— సూరాన్‌పూర్‌మధ్య కొత్తరైలుమార్గాల నిర్మాణం దాదాపు 200కిలోమీటర్లు,పూర్తి ప్రస్తుతం కొత్తగా రైళ్ళు నడపబడుచున్నాయి. 1981—82 అంతానికి మరో 184 కిలోమీటర్ల కొత్త రైలు మార్గనిర్మాణాలు పూర్తి పోయి, రైళ్ళు నడపడం ప్రారంభమవుతాయి.బీలినగర్-వల్లగొండ రైలుమార్గం—తలపెట్టిన బీలినగర్—నడికుడి రైలు మార్గ నిర్మాణంలో మొదటిదశ, రెండవదశ కార్యక్రమం వల్లగొండ— నడికుడి వరకు గల 76 కిలోమీటర్ల దూరంరైలుమార్గంనిర్మించడం జరుగుతుంది.ఈ దశ1983లోపూర్తికావచ్చును. ఈ రైలు మార్గానికు అదనంగా82 చివర వరకు మరో 170 కిలోమీటర్ల రైలు మార్గాలు పూర్తి కావచ్చును. ఈ రైలుమార్గాల్లో మనరాష్ట్రానికిచెందినభద్రాచలం—మణుగూరు, తాళాపూర్—పటన్ చెర్వురైలు మార్గాలు న్నాయి.

ఈకార్యక్రమాల్లో గౌహతి—బర్నిహాట్,ధర్మానగర్-కుమార్‌ఘాట్,సిల్చార్-జిరిబాం,బలిపోర-భలుక్‌పాంగ్,అంగూరాతుమి, లాల్‌ఘాట్— బ్రెరాబి మొదలగు ఆరురైలుమార్గాలనిర్మాణకార్యక్రమాలు అమధ్య వుండకుండిగా సాగి, ప్రస్తుతం చురుగా సాగుతున్నాయి.

1981—82 వార్షిక సంవత్సరంలో 35 కొత్తరైలు మార్గాలు వేసేందుకుగాను సర్వే పనులు మంజూరు చేయబడ్డాయి.ఈపథకంలో మన రాష్ట్రానికి కూడా ప్రాముఖ్యం ఇవ్వబడింది.మన రాష్ట్రంలో పటన్ చెర్వు-సంగారెడ్డి-పెద్దపల్లి రైలుమార్గం,సంద్యాల-ఎర్రగుంట్లరైలుమార్గం,మాచర్ల-కర్నూల్-రాయచూర్‌రైలుమార్గం,రాయచూర్-క్రిష్ణ, మక్తల్—వికారాబాద్ రైలు మార్గం మరియు-నడికుడి-గూడూరు, కాళహస్తి రైలుమార్గాలుచేర్పబడ్డాయి.

ప్రస్తుతం ఈప్రాంతాల్లో సర్వేపనులు ప్రారంభమయ్యాయి.

మనూరు 2,800 కిలోమీటర్ల మీటర్ గేజ రైలు మార్గాన్ని బ్రాడ్ గేజగామార్చే13పథకాలుకూడాఅమలులో ఉన్నాయి.ఈపథకంలోమాచర్ల-గుంటూరు వరకు గల మీటర్ గేజను బ్రాడ్ గేజగా మార్చడం కూడా చేర్చబడింది. అందువల్లగుంటూరు—మద్రాసునగరాల నుండి సికింద్రాబాద్‌కు రైలుమార్గం ఏర్పడగలదు. ఈ కొత్తరైలు మార్గ నిర్మాణంవల్ల గుంటూరునుండి సికింద్రాబాద్‌కు, 100కిలోమీటర్లు,మద్రాసు నుండి సికింద్రాబాద్‌కు74కిలోమీటర్లు దూరంతగ్గుతోంది.మైసూర్,బెంగుళూరు, రాంనగర్, మొరాదాబాద్,గౌహతి డిబ్రూగర్, సోనాపూర్, బారబాంకిల మధ్య గేజ మార్పు"కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ గేజుమార్పు పథకాలకు అదనంగాగుంతకల్,బెంగుళూరు,న్యూజాంగైగాన్, గౌహతిల మధ్య గల మీటర్ గేజ మార్గానికి సమాంతరంగా బ్రాడ్‌గేజ రైలు మార్గం నిర్మాణం తుది దశలో ఉంది. గుంతకల్—బెంగుళూరుల మధ్య బ్రాడ్‌గేజరైలుమార్గంవల్ల బెంగళూరు నుండి గుంతకల్,నాడి, సికింద్రాబాద్—కాజీపేట-ఢిల్లీలకు నేరుగారైలుమార్గం ఏర్పడగలదు.

రైళ్లత్వరితంగానడిచేందుకుగానురైలు మార్గాలనుఅంచెలువారిగావిద్యుదీకరణచేసే కార్యక్రమాలు కూడా అమలుపరచబడుచున్నాయి.1980-81లో విజయవాడ-మద్రాసు, కిరండల్,—జగదల్‌పూర్‌ల మధ్య వెరసి 437 కిలోమీటర్ల రైలు మార్గం విద్యుదీకరణచేయబడి, ప్రస్తుతంరైళ్లువిద్యుత్‌తోనడపబడుచున్నాయి. ప్రస్తుతం అమలులో నున్న1418కిలోమీటర్ల రైలుమార్గ విద్యుదీకరణ కార్యక్రమానికిఅదనంగా1981-82సంవత్సరానికి సీతారాంపూర్-పాట్నా-మొఘల్ సరాయి,జాన్సి—ఇటార్సి, విజయవాడ—ఖరగ్పూర్,బసాపాల్-నాగపూర్,ఆర్కోనం-ఈరోడ్-ఆర్కోణం,రేణిగుంట-సూడూరు, గంగాపూర్ సిటీ—దత్‌లాంం మధ్యరైలు మార్గ విద్యుదీకరణ కార్యక్రమం చేర్పబడింది.

కలకత్తా నగరంలో భూగర్భ రైలు మార్గ నిర్మాణం1980నుండిప్రారంభమయింది. మొదటిదశ కార్యక్రమం, డండం రైల్వే స్టేషన్ నుండిశ్యాంబజార్ వరకు, రెండవ దశలో టోలిగంజ నుండి ఎస్‌ప్లనేడ్ వరకు,మూడవ దశలో శ్యాంబజార్ నుండి ఎస్‌ప్లనేడ్ వరకు ఈరైలు మార్గనిర్మాణంపూర్తవుతుంది.అందువల్ల అంధేరి నుండి జాంబాయి వి.టి వరకు వేగంగా పోయేందుకు వీలవుతుంది.

— చిలువేరు వనజాసాగర్



ఉత్పల: సంప్రదాయసత్పలం

